నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం ఫిబ్రవరి 02, 2025 www.navatelangana.com

నీటి కష్టాలు లేకుండా చర్యలు

- జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు


మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలో ప్రజల నీటి కష్టాలు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. శనివారం రాజంపేట పట్టణంలోని గ్రామపంచాయతీని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులు పరిశీలించి ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బంది చేత ట్యాంకులు శుభ్రం చేయించాలని, రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి కొరత లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఇతర బోరుబావులను వాటర్ ట్యాంకులకు కలపాలని తెలిపారు. ట్యాంకుల సమీపంలో మురికి నీరు, చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించాలని, ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రజిత, ఇంట్రా ఏఈ శిరీష, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేసే కేంద్ర బడ్జెట్

సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్



నవతెలంగాణ-కంఠేశ్వర్

పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన రూ.50,65,345 కోట్ల బడ్జెట్లో పారిశ్రామిక రంగానికి రూ.5,300 కోట్లు మాత్రమే కేటాయించారు. గత బడ్జెట్లో రూ.5,624 కోట్లు కేటాయించారు. గత సంవత్సరం కంటే ఈసారి రూ.324 కోట్లు కోత విధించారు. పారిశ్రామికవేత్తల రాయితీల కోసం మాత్రం రూ. 13,145 కోట్లు కేటాయించారు. ప్రభుత్వరంగ సంస్థలు, నవ రత్నాలు, దేశంలో ఉన్న 78 మినీ రత్నాలను ప్రవేటీకరించడం, అమ్మివేయడం, కార్మిక సంస్కరణలను వేగవంతం చేయడం తన విధానం అని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించుకున్నది. ఈరోజు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్మికులకు, ఉద్యోగులకు వ్యతిరేకంగానూ, ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేసేదిగా ఉన్నది. దీన్ని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ కార్మికవర్గం నిరసనలు తెలియజేయాలని పిలుపునిస్తున్నది.

జిల్లాకు మొండిచేయి

- రైల్వే డబ్లింగ్, ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే లైన్ ఊసెత్తలే
- పసుపు బోర్డుకు కేటాయింపులు సున్నా
- కార్మిక, కర్షక సంక్షేమానికి ఎలాంటి చర్యలూ లేవు
- కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై భిన్నాభిప్రాయాలు
- ఆంధ్ర, బీహార్ రాష్ట్రాలకే అత్యధిక కేటాయింపులని పలువురి మండిపాటు

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్



పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. రూ.50,65,345 కోట్లతో కేటాయింపులు చేశారు. కాగా ఈ బడ్జెట్‌లో సైతం జిల్లాకు మొండి చేయి చూపారని అభిప్రాయాలు వ్యక్తమైయ్యాయి. జిల్లాలో రైల్వే లైన్ డబ్లింగ్‌కు, ఆర్మూర్-ఆదిలాబాద్ కొత్త రైల్వే లైన్‌కు ఎలాంటి కేటాయింపులు చేయలేదని పెదవి విరిచారు. అదే విధంగా అట్టహాసంగా ప్రకటించిన పసుపు బోర్డును సైతం బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. మధ్యతరగతి ప్రజలకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చినట్టు చెప్పటం పూర్తిగా మభ్యపెట్టటమే అవుతుందని అందులో ఎనిమిది లక్షల రూపాయలు పొదుపు చేసుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది అనే అంశం తెలియకుండా ప్రజల్ని మభ్య పెట్టారని విమర్శలు వ్యక్తమైయ్యాయి. అదేవిధంగా ఇప్పటికే మూసివేసిన చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాకంగా ఆదుకోవటానికి ఎటువంటి కేటాయింపులు ఇవ్వకుండా అందులో పని చేసిన కార్మికులకు ఆదుకోకుండా ఇప్పుడు రుణాలు ఇస్తామని చెప్పటం అంటే ఇది కేవలం కొద్ది మంది దళారులకు మాత్రమే ఉపయోగపడుతుంది. కార్మికుల, రైతాంగం సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, ఉపాధి చట్టానికి నిధులు పెంచకుండా నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతున్నట్టు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లా నుంచి ఒక ఎంపీ, ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహిస్తున్నా.. ఉమ్మడి జిల్లాకు ఎలాంటి కేటాయింపులు లేవని ఆరోపణలు వ్యక్తమైయ్యాయి. బడ్జెట్ సవరణలోనైనా జిల్లాకు ప్రత్యేక కేటాయింపులు వచ్చేలా కృషి చేయాలని డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

బడ్జెట్ సవరణకు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రయత్నించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



కేంద్ర బడ్జెట్లో కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం మరోసారి మొండి చేయి చూపింది. జిల్లా అభివృద్ధి పట్ల బిజెపి పార్టీకి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవు తోంది. బీహార్ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు ఆ రాష్ట్రానికే కేటాయించారన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించి బిజెపి పార్టీకి ఒక ఎమ్మెల్యేని గెలిపించి ఇచ్చిన కామారెడ్డిని మాత్రం విస్మరించారు. ఇది కామారెడ్డి ప్రజలను అవమానించడమే. కామారెడ్డి ప్రజలకు అత్యవసరమైన రెండు రైల్వే గేట్ల వద్ద నిర్మాణానికి నిధులు అత్యవసరమని గుర్తించాలి. ఇప్పటికైనా కామారెడ్డి జిల్లా బిజెపి పార్టీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. -కామారెడ్డి

చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లేదు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు



బడ్జెట్లో పేద, సాధారణ ప్రజలకు, ఎటువంటి ప్రతిపాదనలు కానీ కేటాయింపులు కానీ లేకపోవడం ఈ ప్రభుత్వం యొక్క నీతి ,నైజం తెలుస్తుంది. మధ్యతరగతి ప్రజలకు 12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చినట్టు చెప్పటం పూర్తిగా మభ్యపెట్టటమే అవుతుందని అందులో ఎనిమిది లక్షల రూపాయలు పొదుపు చేసుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది అనే అంశం తెలియకుండా ప్రజల్ని మభ్య పెట్టారు. అదేవిధంగా ఇప్పటికే మూసివేసిన చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాకంగా ఆదుకోవటానికి ఎటువంటి కేటాయింపులు ఇవ్వకుండా అందులో పని చేసిన కార్మికులకు ఆదుకోకుండా ఇప్పుడు రుణాలు ఇస్తామని చెప్పటం అంటే ఇది కేవలం కొద్ది మంది దళారులకు మాత్రమే ఉపయోగపడుతుంది. అదేవిధంగా కార్మిక వర్గానికి గాని పట్టణాల్లో ఉన్న పేదలకు ఉపాధి అవకాశాల్ని పెంచటానికి నిధులను కేటాయించకుండా పట్టణ పేదరికం పెరిగే పద్ధతుల్లో ఈ బడ్జెట్ ఉంది. తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలు కోసం నయా పైసా కేటాయించి జరగలేదు. పసుపు బోర్డు ఏర్పాటుకు కావలసిన నిధులను కూడా ఈ బడ్జెట్ లో ప్రస్తావించలేదు. వ్యవసాయ కనీస మద్దతు ధర నిర్ణయించకుండా ఈరోజు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టపెట్టే పద్ధతుల్లో ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైన బిజెపి ప్రజా ప్రతినిధులు కేంద్రం మీద ఒత్తిడి తీసుకొచ్చి తగినన్ని నిధులను కేటాయించే పద్ధతుల్లో చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.
-కంఠేశ్వర్

తెలంగాణను మరోసారి విస్మరించారు

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



దేశంలో మైనార్టీలు, దళితులు, మహిళలు తమ భద్రతపై ఆందోళన చెందుతున్నారని, బడ్జెట్‌లో మహిళల భద్రత ఊసెత్తలేదు. ఆంధ్ర, బీహార్ కు ప్రకటించిన దాంట్లో తెలంగాణకు 25 శాతం కూడా ప్రకటించలేదు. బడ్జెట్‌లో తెలంగా ణను మరోసారి విస్మరించారని మండిపడ్డారు. రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ సంస్థలను కేటయించాలని ఎప్పటినుంచో అడుగుతున్నా ఈ బడ్జెట్‌లో కూడా కేటాయించలేదన్నారు. జిల్లాకో నవోదయ విద్యాలయం కేటయించాలన్న మా వినతిని పెడచెవినపెట్టారని ఆరోపించారు. అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూల్స్ ఉన్నాయి. తెలంగాణ ఈ బడ్జెట్‌లో సైనిక్ స్కూల్‌కు నోచుకోలేదన్నారు. తెలంగాణలో బీజేపీ నుంచి 8 మంది, కాంగ్రెస్ నుంచి 8 మంది ఎంపీలున్నా రాష్ట్రానికి దక్కిందేమీ లేదన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు లోక్‌సభలో కేంద్రాన్ని నిలదీయాలనీ, రాజ్యసభలో మా సభ్యులు తెలంగాణకు దక్కాల్సిన ప్రయోజనాలపై కేంద్రంపై పోరాడు తున్నారనీ, త్వరలో ఎన్నికలు జరిగే బీహార్ రాష్ట్రానికి వరాలు ప్రకటించారని ఆరోపించారు. ఎన్నికలుంటేనే రాష్ట్రాలను పట్టించు కుంటామన్న వైఖరి సరికాదని, మోడీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటారు. అన్ని రాష్ట్రాలను ఒకేలా చూడడం లేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నిత్యావసరాల కొనుగోలు శక్తి క్రమంగా తగ్గుముఖం పడుతున్నదని పేర్కొన్నారు. -కామారెడ్డి

పేదలకు ఒరిగిందేమీ లేదు

రైతుసంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీగా ఉందని, పేద ప్రజలకు రైతంగానికి ఏమి ఒరిగేది లేదు. బడ్జెట్ అంకెలను చూపించేందుకే ఉందని రైతంగానికి ఉపయోగపడటం ఏమీ లేదని తెలిపారు. రానున్న రోజులలో వ్యవసాయ రంగాన్ని పెట్టుబడిదారులకు కట్టుపెట్టే విధంగా ప్రభుత్వం చూస్తుందని అన్నారు. -ఆర్మూర్

రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారు. కేంద్ర బడ్జెట్ బీహార్ బడ్జెట్‌గా మారి పోయిందని, ఇది చాలా దురదృష్టకర మని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వం లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుండి కేంద్రాన్ని కోరుతున్న నవోదయా, సైనిక్ స్కూళ్లు, ఐఐఎం, ట్రిపుల్ ఐటి లాంటి విద్యాలయాల ప్రకటన గానీ తెలంగాణకు ఉపయోగపడే మరే అంశంగానీ బడ్జెట్ లో లేదన్నారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు, కాంగ్రెస్ నుంచి 8 మంది ఎంపీలు ఉన్నా సాధించింది శూన్యం అని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలకు ఎంపీ ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని, తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన ప్రకటనలో కోరారు. -కమ్మర్‌పల్లి

పూర్తిగా ఉత్తరాది బడ్జెట్

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



కేంద్ర బడ్జెట్ పూర్తిగా ఉత్తరాది బడ్జెట్ లాగా ఉంది. బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు భారీ కేటాయింపులు చేసి ఆదాయం ఇచ్చే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేశారు. నిజామాబాద్ జిల్లా లోని ఆర్మూర్ నుంచి నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు రైల్వే లైన్‌కు పైసా ఇవ్వలేదు. గల్ఫ్ కార్మికుల కోసం పాలసీ ఏర్పాటు చేయలేదు. ఇక ఆర్భాటం చేసిన పసుపు బోర్డుకు నిధులు ఇవ్వలేదు. ఇది పూర్తిగా కార్పొరేట్ శక్తులకు మేలు చేసే బడ్జెట్.

-కంఠేశ్వర్

కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్

సీఐటీయూ నాయకులు రవీందర్



రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌లో కార్మికుల, రైతుల, ప్రజల సంక్షేమానికి ఎలాంటి చర్యలూ తీసుకున్న దాఖలాలు లేవని సిఐటియు జిల్లా నాయకులు రవీందర్ అన్నారు. వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యత అని చెప్పి బడ్జెట్ కేటాయింపులు ప్రకటించకుండా రైతాంగాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం మరోసారి మోసగించిం దన్నారు. కార్మికవర్గం సుదీర్ఘకాలం లేబర్ కోడ్ల రద్దుకు కనీస వేతనం రూ.26,000 ల డిమాండ్, స్కీమ్ వర్కర్సును కార్మికులుగా గుర్తించాలన్న డిమాండ్‌ను పట్టించుకోలేదు. అసంఘటిత కార్మికుల సంక్షేమం వంటి అంశాలను ఈ బడ్జెట్లో ప్రస్తావించకపోవడం కార్మిక వ్యతిరేక చర్య అన్నారు. మధ్యతరగతికి రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపును బడ్జెట్లో ప్రకటించినా, పాత పద్ధతిలో ఎటువంటి మార్పులను ప్రస్తావించకపోవడం మధ్యతరగతి ప్రజలకు నష్టం. అదే సమయంలో సంపద పన్ను 3 శాతానికి తగ్గించి మధ్యతరగతిపై ఆదాయపు పన్ను విధింపు ధనవంతులకు లబ్ది చేకూర్చడమే. పెన్షన్ రంగానికి నిధులు పెంచకపోవడం. -కామారెడ్డి

సంతృప్తికరంగా ఉంది

దేగాం యాదా గౌడ్. టీడీపీ పార్లమెంట్ కన్వీనర్



మధ్యతరగతి వారికి 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఊరుట కలిగించింది. క్యాన్సర్ కు సంబంధించిన కొన్ని మందులపై ఎలాంటి పన్నులూ విధించకుండా క్యాన్సర్ బాధితులకు అండగా ఉంది. కానీ రైతులకు సంబంధించి పంట గిట్టుబాటు ధర రైతే నిర్ణయించుకునేలా విధివిధానాలు చేయాలేదు. సవరించే కేటాయింపుల్లో గిట్టుబాటు ధరలకు కేటాయింపులు పెంచాలి.
-నిజామాబాద్ సిటీ

పేదలను నిండా ముంచే బడ్జెట్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట రాములు



ఈ బడ్జెట్ పేదలను నిండా ముంచే బడ్జెట్. జాతీయ గ్రామీణ ఉపాధి హామీకి గతేడాది కేటాయించిన రూ.63 వేల కోట్లు మాత్రమే ఉన్నది. ఇంకా అదనంగా పెంచలేదు. పనిరోజులు ఏడాదికి 200 రోజులకు పెంచాలని, రోజుకూలీ 600 రూపాయల ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదు. అలాగే పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగుతున్నారు. అందుకని పట్టణ ఉపాధి హామీ పట్టణాలకు సైతం వర్తింపజేయాలని కోరినా కానీ ఆ ప్రస్తావనే తేలేదు. రైతుల సమస్యల పైన, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా.. రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారు.

నిజామాబాద్ నుంచి హైదరాబాదుకు 2.30గం వెళ్లే రైలు సింగిల్ లైన్ కారణంగా నాలుగైదు గంటల సమయం పడుతుంది. అందుకని అనేక సంవత్సరాలుగా డబల్ ట్రాక్ ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కొట్లాడుతున్నా.. ఆ ఊసే బడ్జెట్ లో ఎత్తలేదు. మరి బిజెపి ఎంపీ ఏం చేస్తున్నారో..! -కంఠేశ్వర్

కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్

ఏఐటీయూసీ



దేశంలో కరోనా నుండి నేటి వరకు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల వేలాది చిన్న మధ్యతరగతి పరిశ్రమలు మూతబడటంతో లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరకక కుటుంబాలు అల్లాడుతున్న ఈ నేపథ్యంలో పరిశ్రమలను తెరిపించడానికి ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం సిగ్గుచేటు. నిజామాబాద్ జిల్లాకు సంబంధించి రైల్వే పనులు ప్రారంభానికి కేటాయింపులు లేవు. ప్రభుత్వ విధానాల వల్ల పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ బడ్జెట్ను ఏఐటీయూసీగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. -నిజామాబాద్ సిటీ

ఆంధ్ర,బీహార్ రాష్ట్రాలకేనా కేంద్ర బడ్జెట్

సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్



బడ్జెట్ కేవలం ఆంధ్రప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకే కేటాయించినట్టు ఉంది. రాష్ట్రానికి మొండిచేయి చూయించారు. రాష్ట్ర విభజన హామీల అమలుకై నిధులు కేటాయిస్తామని నేడు తెలంగాణకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం ఊహించిందేనని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి మంత్రులు, పార్లమెంటు సభ్యులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గతంలో పెండింగ్‌లో ఉన్నటువంటి ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయించాలని అన్నారు. ఈ బడ్జెట్ అంకెల గారడి మాదిరిగానే ఉన్నదని పేద ప్రజలకు ఈ బడ్జెట్ తో ఒరిగింది ఏమీ లేదని అన్నారు. -నిజామాబాద్ సిటీ

ప్రయివేటీకరణ వేగవంతం చేసే బడ్జెట్

టీయుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్



కార్పొరేట్ కంపెనీల అనుకూల బడ్జెట్. ప్రైవేటీకరణను మరింత వేగం చేయడమే ఈ బడ్జెట్ ఉద్దేశం. ఎఫ్‌డీఐల వాటా వంద శాతంకు పెంచడం ఇన్సూరెన్స్ రంగాన్ని ముఖ్యంగా ఎల్ఐసీ వంటి ప్రభుత్వ ఇన్సూరెన్స్ కంపెనీలను బలహీనపరచడంలో భాగమే. కేంద్ర బడ్జెట్లో దక్షిణ భారతదేశానికి మరోసారి అన్యాయం జరిగింది. ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలకు బీహార్, ఢిల్లీ వంటి రాష్ట్రాలకు నిధులు వెచ్చించారు. రాష్ట్రానికి, ముఖ్యంగా జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. ఇద్దరు కేంద్ర మంత్రులు ఆరుగురు ఎంపీలు ఉన్నా, ఒరిగిందేమీ లేదు. పసుపు బోర్డుకు ప్రత్యేకంగా నిధుల ప్రస్తావన లేదు. దేశ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న కార్మిక వర్గానికి కనీస ఉపషమన చర్యలు లేవు. వారికి ఉద్యోగ, ఆరోగ్య భద్రతకు భరోసా లేదు. కనీస వేతనాల అమలుపై ఊసే లేదు. విద్యారంగ బలోపేతం కోసం ఆశించిన స్థాయిలో నిధుల కేటాయింపు లేదు. -నిజామాబాద్ సిటీ

విద్యారంగానికి మొండిచేయి

టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సురేష్



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో విద్యా రంగానికి నిధులు కేటాయింపు నిరాశకు గురి చేసింది. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు అధిక నిధులు కేటాయించాలి. మధ్య తరగతి ఉద్యోగులకు ఆదాయ పన్ను పరిమితి పెంచడం స్వాగతిస్తున్నాం. -కంఠేశ్వర్

నో టాక్స్ స్లాబ్ కనీసం 5 లక్షలకు పెంచాలి

రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బట్టు కృష్ణారెడ్డి



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఉద్యోగులకు కొంత ఊరటనిచ్చినా, నెలకు లక్ష వేతనం గల ఉద్యోగులకు ఆశించిన ఊరట లభించలేదు. నో టాక్స్ కనీసం ఐదు లక్షలకు పెంచాలి. స్టాండర్డ్ డిడక్షన్ 75,000, ఉద్యోగులకు స్వల్ప ప్రయోజనాన్ని మాత్రమే ఇచ్చింది. దివ్యాంగ ఉద్యోగులకు ఇచ్చే పన్ను పరిమితి ఏ మాత్రం పెంచలేదు. వారికి ఎలాంటి ప్రయోజనం ఈ బడ్జెట్ లో ఇవ్వలేదు. -నిజామాబాద్ రూరల్

వసంతపంచమి.. ముందస్తు ఆడ్మిషన్‌లకు స్కెచ్

- ప్రత్యేక రాయితీలు, మినహాయింపులంటూ పలు ప్రయివేటు విద్యాసంస్థల ప్రచారం

నవతెలంగాణ-నిజాంబాద్‌సిటీ

వసంత పంచమి ప్రత్యేక ఆఫర్ అంటూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల అడ్మిషన్‌లకు ప్లాన్ చేస్తున్నాయి. సోమవారం నుంచి మంచిరోజులని, ఈ సమయంలో అడ్మిషన్ తీసుకుంటూ విద్యార్థులు బాగా చదువుతారనే ప్రచారం చేస్తున్నారు. పైగా ప్రస్తుతం అడ్మిషన్ తీసుకుంటే అనేక ఆఫర్‌లు ఉన్నాయని, లిమిటెడ్ సీట్లు ఉన్నాయంటూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. విద్యాసంవత్సరానికి ముందస్తు అడ్మిషన్‌లు తీసుకోవడం విద్యాహక్కు చట్ట ప్రకారం నేరం. కానీ దానికి తిలొదకాలు ఇచ్చేసి.. మంచిరోజు అంటూ వసంతిపంచమికి అడ్మిషన్‌లు తీసుకుంటుండటం గమనార్హం. ఈ అడ్మిషన్‌ల ప్రక్రియ గతంలో వసంతపంచమి ఒక్కరోజుకే పరిమితం కాగా.. ప్రస్తుతం నెలంతా నడిపిస్తుండటం గమనార్హం. ఇంత జరుగుతున్నా.. విద్యాశాఖ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

ఈ విద్యా సంవత్సరం పూర్తి కావడానికే ఇంకా 3 నెలల సమయం ఉన్నప్పటికీ 2025-26 విద్యాసంవత్సరానికి అడ్మిషన్‌లే లక్ష్యంగా ప్రయివేటు స్కూళ్లు వసంతపంచమిని చూపుతూ ముందస్తు అడ్మిషన్‌లకు తెరలేపాయి. అడ్మిషన్ ఫీజులో రాయితీ అని కొందరు, ఈ సంవత్సరం ఫీజు వర్తించును అని మరికొందరు, ఫీజులో రాయితీ అని మరి కొందరు.. తమ స్కూళ్లో అక్షరాభ్యాసం చేయించుకుంటే మరింత రాయితీలు ఇస్తామని ప్రచారం చేపడుతున్నారు. ఈ ఆఫర్లతో విద్యాసంస్థలకు ఎన్ని అడ్మిషన్‌లు జరిగునో, మరికొందరు అక్షరాభ్యాసం కూడా మా విద్యా సంస్థ ద్వారానే చేయిస్తామని ప్రచారాలు కూడా కొనసాగిస్తారు. ఇలా విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకోవడానికి సోషల్ మీడియాలో ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి. అంతేకాకుండా వసంత పంచమి రోజు ప్రతి ఒక్క టీచర్ ఒక్కొక్క విద్యార్థిని అయినా అడ్మిషన్ చేయాలని లక్ష్యాన్ని కూడా విధించినట్టు సమాచారం.



ఇంతటి ప్రచారం జరుగుతున్నా.. విద్యాశాఖ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం. జూన్ మాసం వచ్చేసరికి పలు స్కూళ్లకు అడ్మిషన్ కోసం వెళ్లగా.. సీట్లు లేవని, అదనపు డబ్బులు చెల్లిస్తే సీటు కేటాయిస్తామని అంటున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

ప్రహరి ధ్వంసంలో.. ఇద్దరిపై కేసు నమోదు


స్కూల్ వద్ద పోలీసుల బందోబస్తు

నవతెలంగాణ-దోమకొండ

మండలం లోని ముత్యం పేట గ్రామంలోని, ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల ప్రహరి గోడను గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేయడం తో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయి లు, గ్రామస్తులు గత మూడు రోజుల క్రితం పోలీస్ స్టేషన్‌తో పాటు ఎస్పీ కార్యాల యంలో, ఎమ్మెల్యేకు, సలహదారుకు ఫిర్యాదు చేశారు. కాగా శనివారం శిరీష్ గౌడ్.. పాఠశాల ప్రహరీ గోడను నిర్మాణం చేపిస్తానని మెటీరియల్ కూలీలను పంపించడంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్థానికులు శనివారం వారిని అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న దోమకొండ ఇన్చార్జ్ ఎస్సై ఆంజనేయులు, సీఐ సంపత్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి వారికి సముదా యించారు. ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, నాయకులు పోలీసులను కోరారు. ముత్యంపేట ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను ధ్వంసం పై, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు శిరీష్ గౌడ్, శ్రీధర్ రెడ్డిపై కేసు నమోదు చేశామని ఇన్చార్జి ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

మద్యపానం నిషేదిస్తూ పర్మళ్లల్లో తీర్మానం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పరమల్ల గ్రామంలో మద్యపాన నిషేదిస్తూ గ్రామస్తులు తీర్మానించుకున్నారు. శనివారం గ్రామంలోని అన్ని కులసంఘాల సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలు మేరకు తీర్మానం చేశారు. గ్రామంలో బెల్ట్ షాపు ఉండడం వల్ల యువత విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు తాగుడుకు బానిసై అప్పుల పాలై ఆత్మహత్యలతో పాటు కుటుంబంలో గొడవలకు దిగుతున్నారని వారన్నారు. గ్రామంలో మద్యం విక్రయించరాదని గ్రామస్తులు తీర్మానం చేసి తీర్మానం పత్రాన్ని లింగంపేట ఎస్సై ప్రకాష్‌కు ఎల్లారెడ్డి ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో ఆయా కుల సంఘాల పెద్దలు, యువజన సంఘాల అధ్యక్షులు కార్యదర్శి గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సెనెటర్ జిల్కార్ విజయానంద్‌కు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-కంఠేశ్వర్

జెసిఐ అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సెనెటర్ జిల్కార్ విజయానంద్‌ను తన నివాసంలో జెసిఐ స్ఫూర్తి క్లబ్ అధ్యక్షులు వజ్జ నవనీత, పూర్వ అధ్యక్షులు జోన్ అధికారి వజ్జా మహేందర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ అధికారి నయన్ పాల్గొన్నారు. విజయానంద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.


విజయానంద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గంగాదేవి అమ్మవారి విగ్రహంతో ఊరేగింపు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని పులి చెరువు దగ్గర ఎడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గంగాదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు ఇతర భక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు. శనివారం మొదటి రోజున గంగాదేవి అమ్మవారి విగ్రహాన్ని ఎడపల్లి గ్రామంలోని ప్రధాన వీధులలో మహిళా భక్తులు మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు.



ప్రజలు తప్పకుండా నిబంధనలు పాటించాలి

- ఇంచార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ

నవతెలంగాణ-కంఠేశ్వర్



నిజామాబాద్ ప్రజలు నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సింధు శర్మ తెలిపారు. శనివారం ఆమె మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించవద్దని సూచించారు. ముఖ్యంగా జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేయవద్దని పేర్కొన్నారు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని తెలిపారు. ఎక్కువ శబ్దంతో డీజేలను ఏర్పాటు చేయవద్దని.. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలున్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు డి.జేల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధం ఉందని తెలిపారు. పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు, సౌండ్ సిస్టములు నిజామాబాద్ కమిషనరేటు పరిధిలో నిషేధం గలదని సూచించారు.

అగ్గి మల్లన్న జాతర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే


బోనంతో ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

డొంకేశ్వర్ మండలంలోని జి.జి. నడ్కుడ గ్రామంలో శుక్రవారం అగ్గి మల్లన్న జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి జాతరలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పీఎంపీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పీఎంపీ ఆఫ్ తెలంగాణ నిజామాబాద్ జిల్లా డైరీ, క్యాలెండర్‌ను హైదరాబాద్‌లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పులగం మోహన్, ఉపాధ్యక్షులు లక్ష్మీరాజం, రవి వర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జితేందర్, వివిధ మండలాల అధ్యక్షులు దశరథ్, శ్రీనివాస్, శ్యాం, అశ్వక్ అలీ, సాయిలు, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో అడ్మిషన్లు చేసుకోండి

- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామ్

నవతెలంగాణ-ఆర్మూర్



ప్రభుత్వం పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, 6 నుంచి 10వ తరగతి వరకు అడ్మిషన్లకు నోటిఫికేషన్ వెలువడినట్టు పట్టణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామ్ శనివారం తెలిపారు. గత నెల ఆరవ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. ఈ నెల 28 తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, హాల్ టికెట్లను ఏప్రిల్ 3న డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పదవ తరగతి చదువుతున్న రతన్వీర్, అనీష్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలలో ప్రతిభ కనబరిచినట్టు, రశ్మిత, రాజేశ్వరి అనే విద్యార్థినిలు సైతం రాష్ట్రస్థాయిలో నాలుగు, ఐదు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన (ఫోటో)

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని శనివారం ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల కోసం వండి సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యత కూడిన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్న భోజనం కోసం అందించే సరుకుల్లో నాణ్యత లోపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన ఎంపీడీవో శ్రీనివాస్ విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణగౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సున్నం శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

- హైకోర్టు న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ విన్నపాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైకోర్టు న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ విన్నవించింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుల నూతన భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు అలిశెట్టి లక్ష్మీనారాయణ, జె.శ్రీనివాసరావుకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి విడివిడిగా రెండు వినతిపత్రాలు వారికి శనివారం అందజేశారు. నిజామాబాద్ జిల్లాకోర్టు ఆవరణానికి ఆనుకుని ఉన్న ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని న్యాయస్థానం అవసరాల కోసం కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు. పెరిగిన కోర్టుల సంఖ్య దానికి అనుగుణంగా న్యాయవాదుల, కోర్టు సిబ్బంది కక్షిదారుల వాహనాలు పెరిగిపోవడం వలన జిల్లాకోర్టు ఆవరణ ఇరుకిరుగా మారిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిపారు. మహిళలపై అత్యాచారాల, హింసను విచారించే ప్రత్యేక న్యాయస్థానం, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నిజామాబాద్ ఐదవ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, నిజామాబాద్ ప్రత్యేక ఫోక్సో కోర్టు జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో వాటిని భర్తీ చేయాలని విన్నవించారు. వినతిపత్రాలు స్వీకరించిన హైకోర్టు న్యాయమూర్తులు సానుకూలంగా స్పందించినట్లు జగన్ తెలియజేశారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్‌రెడ్డి, బార్ కోశాధికారి ఎ.దీపక్, న్యాయవాది ఆరేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.


న్యాయమూర్తికి స్వాగతం పలుకుతున్న బార్ అసోసియేషన్ బృందం

ఎన్నికలెప్పుడొచ్చినా

కాంగ్రెస్ డిఫీట్, కేసీఆర్ రిపీట్

- ప్రజల మనోగతం చూసైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకోవాలి
- ఇకనైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- లేకుంటే రేవంత్ సర్కార్‌కు శంకరగిరి మాన్యమే గతి
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్/కంఠేశ్వర్

ఈ క్షణంలో ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ డిఫీట్, కేసీఆర్ రిపీట్ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ స్వయంగా నిర్వహించుకున్న పోల్ సర్వేలోనే తేటతెల్లమైందని ఆయన శనివారం గుర్తు చేశారు. కేసీఆర్ స్వర్ణ యుగం మళ్లీ రావాలన్నది తెలంగాణ ప్రజల హార్ట్ బీట్ అని ఆయన అభిప్రాయ పడ్డారు. పోల్ సర్వే ఫలితాలు ప్రతికూలంగా ఉండడంతో కాంగ్రెస్ గుండె జారి గల్లంతైందన్నారు. కాంగ్రెస్ పోల్‌లో తెలంగాణ జనం సీఎం రేవంత్‌రెడ్డి సంక్షోభ పాలనపై రాళ్ళవర్షం, గత పదేళ్ల కేసీఆర్ సంక్షేమ పాలనపై పూల వర్షం కురిపించారని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కాంగ్రెస్ దగాకోరు పాలన మాకొద్దు కేసీఆర్ పాలనే ముద్దు అని కుండ బద్దలు కొట్టడం ఏడాదికే కాంగ్రెస్ దుష్ట పరిపాలనపై తెలంగాణ ప్రజల విముఖతకు నిలువెత్తు నిదర్శనమన్నారు. చార్ సౌ బీస్ పార్టీ కాంగ్రెస్ అని, ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని పోల్ సర్వే తేల్చిందన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇంటిది కాదు, తెలంగాణను దోచుకునే ఫోర్ ట్వంటీ అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారని జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రజల కోసం ఫైటింగ్ చేసే పార్టీ కాదు, ప్రజలను ముంచే చీటింగ్ పార్టీ అని సర్వే ద్వారా ప్రజలు అసహ్యించుకున్నారన్నారు. ఈ సర్వేతో అధికారపార్టీకి మైండ్‌బ్లాక్ అయిందన్నారు. రేవంత్‌రెడ్డి పాలన పట్ల వ్యతిరేకతతో ఉన్న తెలంగాణ ప్రజలు దిమ్మ తిరిగేలా సమాధాన మిచ్చారని, రేవంత్‌రెడ్డి పాలనకు వ్యతిరేకంగా 67 శాతం మంది ఓటేయడం మామూలు విషయం కాదని జీవన్‌రెడ్డి అన్నారు. ఈ సర్వేతో జాతీయస్థాయిలో కూడా కాంగ్రెస్ పరువు పోయిందన్నారు. ప్రజల మనోగతం చూసైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకోవాలని, ఇకనైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలి, లేకుంటే రేవంత్ సర్కార్‌కు శంకరగిరి మాన్యాలపాలే అని ఆయన హెచ్చరించారు. కాగా తెలంగాణ రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించేందుకు ఇప్పటి నుంచే సమాయత్తమవుతున్న తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పక్షాన పాదాభివందనం తెలుపుకుంటున్నానని జీవన్ రెడ్డి అన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

రేవంత్‌రెడ్డిపై మాదిగల చావు డప్పు మోగిస్తాం

- వేల గొంతులు, లక్ష డప్పుల పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఆర్మూర్ : ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్ మాజీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి మైలారం బాలు మాదిగ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వేల గొంతులు లక్ష డప్పులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత గత ఏడాది ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలుగా కాలయాపన చేసిందన్నారు. ఈ ఐదు నెలలుగా విద్యా ఉద్యోగ నోటిఫికేషన్‌లో మాదిగలకు తీవ్రంగా నష్టం జరిగిందని తెలిపారు. ఇవాళ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్న ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గి నిన్న తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి 5, 6 తేదీల్లో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని, సుప్రీంకోర్టు తీర్పు రాగానే నిండు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై మాట తప్పిన రేవంత్ రెడ్డి చెప్పిన మాట మీద నిలబతారో లేదో మాదిగలలో అనుమానం ఉందని ఇలాంటి పరిస్థితుల్లో వర్గీకరణను అమలు చేస్తే ఏడో తేదీన లక్ష డబ్బులు వేల గొంతులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తామని లేనిపక్షంలో తెలంగాణ ప్రభుత్వంపై చావు డబ్బులు మోగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ శ్యామ్, మాదిగ యునైటెడ్ ఫ్రాంట్ కొక్కెర భూమన్న, కళాబృందం నాయకులు సింగర్ చిట్టి బాబు, బార్ అసోసియేషన్ తెడ్డు నర్సయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైలారం రాము మాదిగ, మోర్తాడ్ మాజీ ఎంపీపీ చిన్నయ్య, ఎంఎస్పి నాయకులు సుద్దపల్లి మార్కు, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నూతుపల్లి సంతోష్, మండల ఉపాధ్యక్షులు నలూరి చింటు, గణేష్, రాజా గంగారాం, పొన్నాల చంద్రశేఖర్, ఏర్గట్ల వినోద్, రమేష్, ఉల్లెంగ సురేష్, నవీన్, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వేల గొంతుకల.. లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

వేల గొంతుకలతో లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ నర్సయ్య అన్నారు. ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే మాదిగల వేల గొంతుకలతో లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుల బంధువులను మాజీ ఎంపీపీ పస్క నర్సయ్య కోరారు. ఈ కార్యక్రమంలో కులం పెద్దమనుషులు చెలిమెల లక్ష్మణ్, మార్ల సతీష్, చెలిమేల గంగారాం, ఉంగార్ల రాజన్న, పచ్చుక రాములు, మంగ్లారం నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ..

బోధన్ : ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శనివారం బోధన్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 7న హైదరాబాద్ నగరంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహించే లక్షల డప్పులు మహా ప్రదర్శన జరగబోయే దానిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కో ఇన్చార్జి తాడెం అబ్బయ్య మాదిగ, సాలూర మండల అధ్యక్షుడు బూరే శంకర్ మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి రవి మాదిగ, కార్యదర్శి కుమార్ మాదిగ, అద్దంకి లింగయ్య మాదిగ, రమేష్, శంకర్, బాలు, గోపి, శేషు, బాబుషా తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మండల పంచాయతీ అధికారి సదాశివ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల పంచాయతీ అధికారి సదాశివ్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్లూర్‌లో అంగన్వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రభుత్వం సరఫరా చేసిన బియ్యం, పప్పు, నూనె, పాలు, కోడిగుడ్లను పరిశీలించారు. కేంద్రానికి విచ్చేసిన చిన్నారుల కోసం వండి సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాధితులకు ప్రభుత్వం నాణ్యమైన పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందిస్తుందని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలోని పరిసరాలను చెత్తా చెదారం తొలగించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కేంద్రాలకు విచ్చేసే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. ఆటపాటలతో కూడిన విద్య ద్వారా చిన్నారులు అంగన్వాడి కేంద్రాలకు రావడానికి అలవాటు పడతారన్నారు. కేంద్రానికి వచ్చే చిన్నారుల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్, అంగన్వాడి టీచర్లు సరిత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ యూనియన్ డైరీ ఆవిష్కరణ


డైరీని ఆవిష్కరిస్తున్న దుష్యంత్

నవతెలంగాణ-బోధన్

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) యూనియన్ డైరీని శనివారం బోధన్ పట్టణంలోని ఉషోదయ కళాశాలలో ఉషోదయ విద్యాసంస్థల చైర్మెన్ దుష్యంత్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అధ్యయనం, పోరాటం అనే నినాదంతో దేశంలోనే విద్యారంగంపైన, దేశ వ్యాప్తంగా పోరాటాలు చేస్తుందని అన్నారు. కాబట్టి విద్యార్థులు విద్యార్థుల సమస్యలపై పోరాడే సంఘంలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమాలలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం, నిజామాబాద్ జిల్లా నాయకులు కుశాల్, టోకు, సుమన్, కార్తీక్ పాల్గొన్నారు.

కూనేపల్లిలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన

- మహాయజ్ఞం, అన్నదానం


పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి గ్రామంలో శనివారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పున్నప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా వేదమంత్రాలతో గ్రామస్తులు మహా యజ్ఞాన్ని నిర్వహించి పునఃప్రతిష్ఠపన చేశారు. గ్రామ కమిటీ, గ్రామ పెద్దల సమక్షంలో అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన జరిపారు. అనంతరం గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కరణ్ రెడ్డి, రామ్‌రెడ్డి, లక్ష్మణ్, మల్లేష్, కృష్ణారెడ్డి, దేవదాస్, శ్రీను, గంగ నరసయ్య, సురేష్, లింగం, నీరెడి సాయిలు, సుద్ధ వడ్డెన్న, గ్రామపెద్దలు, గ్రామ యువత, స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఉచిత వైద్య శిబిరం



మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో ఖాజాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేసిన రోగులందరికీ రిపోర్టులను అందజేశారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఖాజాపూర్ గ్రామానికి చెందిన విద్యావంతులు వృత్తిరీత్యా వివిధ ప్రాంతాలలో నివసిస్తూ స్వగ్రామానికి తమ వంతు చేయూతనివ్వాలనే ధ్యేయంతో ఖాజాపూర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి రోగులకు వైద్య చికిత్సలు అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలూరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కుమార్ వైద్య సేవలందించారు. కార్యక్రమంలో డాక్టర్లు అలీం, సాయికుమార్, రాజ్‌కుమార్, జయప్రకాష్, పబ్లిక్ హెల్త్ నర్సు ఇందిరా, హెల్త్ సూపర్‌వైజర్ సాయికుమారి, ఏఎన్ఎం గంగామణి, ఫార్మసిస్ట్ రమణ, శేఖర్, పవన్, శిల్ప, ఆశాస్ సుధ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ వయస్సు పెంపు నిర్ణయం సరికాదు

- పీడీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ టీచర్ల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ నగరంలోని దుబ్బా చౌరస్తాలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం తమ ఇంటిని, తల్లిదండ్రులను, కుటుంబాలను వదిలి ఉద్యోగాల కోసం కష్టపడి చదువుతున్నారన్నారు. యూనివర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీ నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, ఇప్పుడున్న ఉద్యోగుల, యూనివర్సిటీ టీచర్ల రిటైర్మెంట్ వయసు 60 నుంచి 65 సంవత్సరాలు వరకు పెంచడం సిగ్గుచేటన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, యూనివర్సిటీలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలోని ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 ఏండ్లకే పరిమితం చేయాలని, ఖాళీ పోస్టుల భర్తీ కోసం ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించి, ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు నాగేష్, నజీర్, రేహాన్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కురుమ యువ చైతన్య సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేటలో శనివారం కురుమ యువ చైతన్య 2025 నూతన క్యాలెండర్‌ను సమితి వ్యవస్థాపక సభ్యులు చదివేటి గంగాధర్ గ్రామ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కురుమ గ్రామ సమితి కార్యవర్గ అధ్యక్షులు బైకరి సంతోష్, ఉపాధ్యక్షులు పల్లె రాజేందర్, పల్లె మహిపాల్, సభ్యులు కమల్ల బాలమల్లు, బైకరి రాజు, సంతోష్, గంగరాజ్యం తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కురుమ యువ చైతన్య సమితి

కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి (లింగంపేట్)

మండలంలోని పెద్దరెడ్డి (మాచాపూర్) గ్రామానికి చెందిన మర్రి నరసింహ రెడ్డి తల్లి మర్రి గంగమ్మ అనారోగ్యంతో మృతిచెందగా.. మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మర్రి నరసింహ రెడ్డి కుటుంబానికి శనివారం పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మర్రి గంగమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యం.డి యాసిన్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నారాగౌడ్, మాజీ జడ్పీటీసీ సామేల్, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, తదితరులున్నారు.


కుటుంబాన్ని పరామర్శిస్తున్న పలువురు

దాతకు సన్మానం

నవతెలంగాణ-మద్నూర్

శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలకు సంతోష్ మేస్త్రి దాతగా సహకరించారని ఉత్సవ కమిటీ వారు శనివారం ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ రమణ రచ్చ కుశాల్ వెంకులు, శశికాంత్ నక్క రాజేష్, ఏఎంసి అధికారి సత్యం తదితరులు పాల్గొన్నారు. చిన్న సహకారానికి సన్మానించిన మార్కండేయ భక్తులకు సంతోష్ మేస్త్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-తాడ్వాయి

జిల్లాస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు తాడ్వాయి క్రీడాకారులు ఎంపికైనట్లు నేతాజీ యూత్ అధ్యక్షులు పంబల సతీష్, జి చందు శనివారం తెలిపారు. కామారెడ్డిలోని లయోలా పాఠశాలలో నిర్వహించిన పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన డి నవీన్ యాదవ్, బండారు శివ స్వామి యాదవ్, సిహెచ్ అజయ్ లు ఎం పికయ్యారని ఈనెల నాలుగో తేదీ నుంచి ఏడో తేదీ వరకు ఆదిలాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలో కామారెడ్డి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు ఎంపికైన క్రీడాకారులను మాజీ సర్పంచ్ బండారు సంజీవ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకల రాజు, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబీర్ శ్యామ్ రావు, శిక్షకులు పంబల జగదీశ్వర్, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివనగర్

రాష్ట్రస్థాయిలో ఇంగ్లీష్ సబ్జెక్టు సంబంధించి జరిగిన ఎలక్యూషన్ పోటీలో ఆకుల సంజన మొదటి స్థానంలో నిలువగా ఇంగ్లీష్ ఒలంపియాలో ఆరే సంజన ద్వితీయ స్థానంలో నిలిచి సదాశివనగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి శనివారం తెలిపారు. ఈసందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు పేరుప్రఖ్యాతలు తీసుకువచ్చినట్టు తెలిపారు. ఉన్నతాధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ టీచర్ భాగ్యలక్ష్మి అభినందించారు.

సమాజ సేవకుని ఫ్లెక్సీని తొలగించడం సరికాదు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రముఖ సామాజిక సేవాకారుడు, ఎన్నారై బల్ల ఆంజనేయులు జన్మదిన ఫ్లెక్సీలు మున్సిపల్ అధికారులు తొలగించడం దారుణమని ఎన్నారై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. శనివారం బల్ల ఆంజనేయులు జన్మదినం సందర్భంగా కామారెడ్డి పట్టణంలో రాజకీయ నాయకులకు సంబంధం లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేశామన్నారు. అయితే పట్టణంలో అనేక ఫ్లెక్సీలు ఉండగా కేవలం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించే వ్యక్తికి సంబంధించిన ఫ్లెక్సీలు మాత్రమే తొలగించడం సరికాదన్నారు. కార్యక్రమంలో సామల శీలా సాగర్, బంధం వేణుగోపాల్, గుర్రాల రవి, నాగళ్ల రాజేందర్, మేకల మహేష్, రంగ అంజాగౌడ్ పాల్గొన్నారు.

పంచాయతీ రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలోని శివాయిపల్లి గ్రామంలో శనివారం ఎంపీడీవో రఘురాం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని వాటర్ ట్యాంకులను, నీటి సరఫరాను పరిశీలించి గ్రామ ప్రజలకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రజిత, పంచాయతీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

విహార యాత్రకు తరలిన విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్‌లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు శనివారం విహారయాత్రకు తరలివెళ్లారు. జూ పార్క్, సాలార్జంగ్ మ్యూజియం, బిర్లా ప్లానిటోరియం, బిర్లా మ్యూజియం మొదలైనవి సందర్శించినట్టు తెలిపారు. విహారయాత్రకు వెళ్లిన విద్యార్థులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సౌకర్యం ఏర్పాటు చేసినట్టు ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు.

టీజీవిపి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎమ్‌డీ సమీర్

నవతెలంగాణ-భిక్కనూర్

టీజీవిపి కామారెడ్డి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిగా ఎండి సమీర్ నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు భానుచందర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సమీర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుబంధం లేని ఒకే ఒక్క విద్యార్థి సంఘం తెలంగాణ విద్యార్థి పరిషత్ అని, సంస్థను బలోపేతం చేసి ప్రతి కళాశాలలో, మండలాలలో కమిటీలను వేసి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవిపి విద్యార్థి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్‌లో శనివారం చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్ రాజమణి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని, వైద్యుల సూచనలు పాటించి పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్యామల, ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.

భజన మండలికి ప్రముఖుల విరాళం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో ఉన్న శ్రీ హనుమాన్ భజన మండలికి భజన వాయిద్యాల కోసం శనివారం ప్రముఖులు సాయి రెడ్డి 15,116 రూపాయలు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త పురాం రాజమౌళి 12,000 రూపాయలు, నిరంజన్ రెడ్డి 12,000 విరాళం అందజేశారు. అనంతరం హనుమాన్ భజన మండలి సభ్యులు విరాళం అందజేసిన వారిని శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, సలహాదారులు శ్రీనివాస్ రెడ్డి, వీడీసీ అధ్యక్షులు సూర్యకాంత్ రెడ్డి, భజన మండలి సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా

ప్రజాపోరాటాలను నిర్మిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి

మతోన్మాదులకు, పెట్టుబడి దారులకు వ్యతిరేకంగా రైతులను, కార్మికులను, కర్షకులను దళితులను, గిరిజనులను కలుపుకొని ప్రజా పోరాటాలను నిర్మిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో నాలుగు రోజులు చర్చలు జరిపి మతోన్మాదులు, పెట్టుబడ్డదారులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాలని ప్రజా పోరాటాలు చేయాలని పార్టీ రాష్ట్ర మహాసభ నిర్ణయించినట్టు తెలిపారు. దానికి అనుగుణంగానే ప్రజా పోరాటాలను నిర్మిస్తామన్నారు. ఆ దిశగా కామారెడ్డి జిల్లాలో పార్టీ జిల్లా కమిటీలో ఇప్పటికే పలు నిర్ణయాలు చేసినట్టు తెలిపారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదం దేవుళ్ళ పేరా రాజకీయాలు చేసుడు మానుకోవా లని, బిజెపికి దమ్ము ంటే కులాలను రద్దుచేసి ఒకే కులం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలం గాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, బీఆర్ఎస్‌ను విస్మరించి కాంగ్రెస్‌కు ఓటు వేసినప్పటికీ హామీలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న మాదిరి గానే ఉన్నాయని అన్నారు. హామీల అమలు కోసం ఓట్లు వేసినా ప్రజలే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, మోతిరాం నాయక్, జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

మాదిగలు కదం తొక్కాలి

- వెయ్యి గొంతులు లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మద్నూర్

ఎస్సీ వర్గీకరణ సాధనకు ఫిబ్రవరి 7న తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పుల' మహాసభలను విజయవంతం చేయడానికి మాదిగలు ఏకమై కదం తొక్కాలని నాయకులు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల శనివారం నాయకులు సమావేశం నిర్వహించి మాట్లాడారు.

మద్నూర్ :మహాసభను జయప్రదం చేయాలని మాదిగ దండోర జిల్లా అధ్యక్షులు గోజేగావ్ విజయ్ పిలుపు నిచ్చారు. మద్నూర్ మండల అధ్యక్షుడు మేత్రి మారుతి మాదిగ ఆధ్వర్యంలో శనివారం మద్నూర్ మండలంలోని లచ్చన్ గ్రామాల్లో మాదిగ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సురేష్, యాదురావ్ , భీంరావ్,శంకర్, మహిళాలు తదితరులు ఉన్నారు.

లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలి

భిక్కనూర్: లక్ష డప్పుల వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శంకర్ తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మణ్, స్వామి, బిక్షపతి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాజు, ప్రభాకర్, జీవన్, దయానంద్, తదితరులు పాల్గొన్నారు.


మద్నూర్‌లో సమావేశం నిర్వహించి డప్పులు కొడుతున్న నాయకులు..


భిక్కనూర్‌లో మాట్లాడుతున్న నాయకులు

భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్, మెనూర్, పెద్ద ఎక్లర గ్రామలలో పద్మశాలిల ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున ఘనంగా ఉత్సాహంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వాడవాడలో మోటార్ సైకిల్ ర్యాలి చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి కీర్తన బాలు మహారాజ్ మార్కండేయ ప్రవచనము చెప్పారు. అనంతరం మహా అన్నా ప్రసాదము, పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు హాజరైన అతిథులకు పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర జయింట్ సెక్రెటరీ డాక్టర్ సుంకి వార్ రమన, మండల కార్యనిర్వాహకా అధ్యక్షులు రచ్చ కుశాల్, కోశాధికారి హుష్కల్ వెంకుల్, అలయ కమిటి అధ్యక్షులు నగనాథ్, ఉప అధ్యక్షులు సురేష్, మేత్రి రచ్చ నాగేశ్, మిడియ అధ్యక్షులు సుంకీవార్ శ్రీధర్ అలయ కమిటి సభ్యులు శేషికాంత్, జగదీష్, కోశాధికారి ఉత్తూరు శ్రీను, పూజారీలు మహేశ్ మహారాజ్, ఓం మహారాజ్, గోపి వార్కారి భాజన మండలి, పద్మశాలి కుల బందువులు, నాయకులు, భక్తజనులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తాడ్వాయి: జిల్లా వ్యాప్తంగా మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించారు. పలు చోట్ల పద్మశాలీల సామాజిక వర్గం ప్రజలు ర్యాలీ నిర్వహించారు.

మార్కండేయ జన్మదినోత్సవ సందర్భంగా తాడ్వాయి మండల కేంద్రంలో పద్మశాలీలు భారీ ర్యాలీ నిర్వహించారు. అలంకరించిన మార్కండేయ కళశను రకరకాల పూలతో అలంకరించిన వాహనంలో ఉంచి భక్తి పాటలతో భాజా భజంత్రీలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శబరిమాత ఆశ్రమం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధారి: మండల కేంద్రంలో మార్కండేయ జయంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కలశయాత్ర వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీల్పివో సురేందర్ విచ్చేసి భక్తులకు ప్రవచనాలు చేశారు. అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం పెద్దలు బండి రాజులు, మహేష్, శ్రీను, రాజు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గాంధారి: గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూర్పు రాజన్న, సొసైటీ డైరెక్టర్ గాండ్ల లక్ష్మణ్, ఏఎంసీ డైరెక్టర్ సంఘని బాబా సీనియర్ నాయకుడు నీల రవి, దేవీ శ్యామ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసుంధర తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్: పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఎల్లారెడ్డి మండల కేంద్రంలో భక్త మార్కండేయ దినోత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పారిపల్లి సంతోష్, ఉపాధ్యక్షులు చిన్నం శంకర్,కార్యదర్శి వెంకన్న, క్యాషియర్ మధునాల రాజు, సంఘ పెద్దలు అంకం గంగాధర్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్: నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్ పేటలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గోపాల్ పేట పద్మశాలి సంఘం అధ్యక్షుడు వినోద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మి కాంతం, కోశాధికారి రాములు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: దోమకొండ మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో, సభ్యుల ఆహ్వానం మేరకు మార్కండేయ జయంతి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. మార్కండేయ ఆలయం అభివృద్ధి కోసం, తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు,మేక నాగరాజు, బొమ్మెర గంగాధర్, బిజెపి నాయకులు భూపాల్ రెడ్డి, కంది మనోజ్ కుమార్, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.


దోమకొండ: పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే


నాగిరెడ్డిపేట్‌లో..

తాగునీటి సమస్య పరిష్కారం

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో గల 3వ వార్డులో బోరు వేయించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించినట్టు నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడంతో బోరు వేయించి మోటార్ బిగించినట్టు తెలిపారు. తాగు నీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కామారెడ్డి

హైదరాబాద్ లోని అనురాగ్ యూనివర్సిటీలో (ఇ ఎల్ టి ఎ) ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఉపన్యాస పోటీలలో కామారెడ్డి జిల్లా విద్యార్థులు పలు విభాగాలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారని ఇఎల్‌టిఎ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ తెలిపారు. ఆంగ్ల ఉపన్యాస పోటీలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల విభాగంలో కామారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సనా బేగం రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లో నిలిచింది. మోడల్ స్కూల్, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో టీజీఎంఎస్ సదాశివ నగర్ విద్యార్థినిలు ఆకుల సంజన, ఉపన్యాస పోటీలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం, ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీల్లో సంజన రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచారు. తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ డైరెక్టర్ రమేశ్ విజేతలకు నగదు బహుమతితో సత్కరించినట్లు ఇంగ్లీష్ లాంగ్వేజ్ అసోసియేషన్ కామారెడ్డి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి అనిల్ కుమార్, జే శ్రీనివాస్ యాదవ్ లు తెలిపారు.


అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్న ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులు

సోనియా గాంధీ దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిజెపి నాయకులు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ దిష్టిబొమ్మను బిజెపి గిరిజన మోర్చా నాయకులు దహనం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సోనియా గాంధీ వ్యాఖ్యలను ఖండించారు. బిజెపి గిరిజన మోర్చా జహీరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కాట్రోత్ రవి నాయక్, కామారెడ్డి జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాథోడ్ రంజిత్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రపతిపై సోనియా గాంధీ వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని, బోరింగ్ రబ్బరు స్టాంప్ అనే అహంకార వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించిన సోనియా గాంధీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు రఘు గారు, రాజు, కార్యదర్శి రాజాం, బాలు, సోషల్ మీడియా ఇంచార్జ్ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ మోడల్ హౌస్ మార్కౌట్


సిబ్బందికి సూచనలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-తాడ్వాయి

ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం కోసం శనివారం మార్కౌట్ చేసినట్లు మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టుకునేందుకు లబ్ధిదారులు ఈ తీరుగా నిర్మించుకునేందుకు 'మార్కౌట్' చేస్తున్నట్లు తెలిపారు. తహసిల్, మండల అభివృద్ధి కార్యాలయాల మధ్యలో మార్కింగ్ చేశారు. ఈ నిర్మాణం 45 రోజుల్లో పూర్తి చేయనున్నట్లు హౌసింగ్ డి ఈ సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రహీముద్దీన్, ఏఈ అశోక్, సీనియర్ అసిస్టెంట్ హనుమాన్లు టిపి స్వామి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిగిలిపోయిన సోయా కొనాలి

- ఢిల్లీలో మంత్రులను కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్



ఢిల్లీలో ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పార్లమెంట్ కు వెళ్లి అక్కడ కేంద్ర మంత్రులను కలిసి మద్నూర్ మార్కెట్ కమిటీలో మిగిలిపోయిన సోయా పంట కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. తమ విజ్ఞప్తికి సంబంధిత శాఖ మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సోయా పంట కొనుగోలు జరిగే వరకు వెనకాడ బోనని సోయా పంట రైతులు ఎలాంటి దిగులు చెందవద్దని సూచించారు.

14న అంబరీషుని విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని బొంపల్లి గ్రామ శివారులో గల అంబరీష్ ఆలయ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. 14వ తేదీ నుండి అంబరీషుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సంగెం రాజిరెడ్డి, వేద పండితులు శ్యాం ప్రసాద్ శర్మ, రాఘవేంద్ర శర్మ, గ్రామ పురోహితుడు రమేష్ జోషి, ఆలయ పూజారులు శివకుమార్, ప్రవీణ్ సొసైటీ చైర్మన్ గంగాధర్ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశమైన ఆలయ కమిటీ

పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాలలో ఎంఈఓ పూర్ణచందర్ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ కి తెలిపారు. మన ఊరు మనబడి పథకంలో భాగంగా పాఠశాలలో జరగవలసిన పనులు నేటికీ పూర్తి చేయలేదని, మరుగుదొడ్లు, పాఠశాల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరలో పూర్తిచేసి పరిష్కరిస్తామని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకులు పరిశీలన

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో వాటర్ ట్యాంకులను ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి శనివారం పరిశీలించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ప్రజలకు నీటి కష్టాలు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బాబుకు సూచించారు.అలాగే ర్యాగట్లపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సౌజన్య, అంతంపల్లి పంచాయతీ కార్యదర్శి భార్గవి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వాటర్ ట్యాంకులను పరిశీలించి పంచాయతీ సిబ్బంది చేత శుభ్రం చేయించి నీటి కష్టాల నివారణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

వెంకటేశ్వర స్వామి ఆలయ భూమిపూజకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూర్ మండల కేంద్రంలో నిర్మించనున్న వెంకటేశ్వర స్వామి ఆలయ భూమిపూజ కార్యక్రమానికి హాజరయ్యేలా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శనివారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయడానికి దాతల సహకారం ఎంతో అవసరమని సూచించారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో కళ్లెం భోజరెడ్డి, దుమజీ శ్రీనివాస్, మూలకిడి శ్రీనివాస్‌రెడ్డి, పెర్కిట్ రమేష్, గాండ్ల రమేష్, డాక్టర్ అరుణ్, తోక శ్రీను, మల్లయ్య, మోహన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన సమితి సభ్యులు



నవతెలంగాణ-ముప్కాల్

నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కన్నాజీ గజానన్‌ను ముప్కాల్ 'గ్రామపరిరక్షణ సమితి' సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. విధి నిర్వహణలో మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి సేవలను అందించాలని సమితి అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంజీవ్ థామస్, గౌరవ అధ్యక్షులు నాయకుడు సంతోష్, సభ్యులు టి.సాయన్న, కట్ట మహేష్, శంకర్ పటేల్, హన్మండ్లు, శివకుమార్, రమేష్, సురేష్, పోశెట్టి, టీంక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్త మార్కండేయ జయంతి



ధర్పల్లి : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



కమ్మర్‌పల్లి : పూజలు చేస్తున్న పద్మశాలీలు



ముప్కాల్‌లో..

నవతెలంగాణ-విలేకరుల బృందం

ధర్పల్లి : మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పాము నారాయణ, తాళ్ల శ్రీధర్, డా.ఆనంద్, నారాయణ, దోర్నాల ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, సొసైటీ ఛైర్మెన్ చెలిమెల మల్లికార్జున్, మనోహర్‌రెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, చెలిమెల నర్సయ్య, చెలిమెల శ్రీనివాస్, పుప్పాల సుభాష్, బొక్కల బాలయ్య, పోత రాజు, లింబాగౌడ్, రమేష్‌గౌడ్, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని ఉప్లూర్ ఓం పద్మశాలి మొదటి సంఘం ఆధ్వర్యంలో శనివారం పద్మశాలీయుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కుల సంఘం భవనంలో సంఘం సభ్యుల సమక్షంలో భక్త మార్కండేయ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కుల బాంధవులందరిలో ఐక్యతను, సంఘటిత శక్తిని, అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించేందుకు సర్వశక్తులు ప్రసాదించాలని మృత్యుంజయుడైన భక్త మార్కండేయుడిని ప్రార్థించారు. అనంతరం సంఘం సభ్యుల కుటుంబీకులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన విభాగం కార్యదర్శి ఎనుగందుల శశిధర్, ఓం పద్మశాలి మొదటి సంఘం అధ్యక్షులు జిందం హరికుమార్, కార్యదర్శి పెంబర్తి నరేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు అంగిరి రమేష్, మండల సంఘం సభ్యులు జిందం శ్రీనివాస్, సంఘం గౌరవ సభ్యులు జిందం మల్లేష్, దైవశెట్టి అంజయ్య, సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి నిర్వహించారు. పూజా హారతి నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు శ్రీపతి శేఖర్, పంచాక్షరి, రుద్ర రాజేశ్వర్, కిషన్, రామ చందర్, గంగాధర్, శ్రీకాంత్, కపిల్, హనుమాన్లు, సతీష్, శ్రీనివాస్ మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ముప్కాల్ : ముప్కాల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదా న కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం బాల్కొండ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు నర్సయ్య, జిల్లా కార్యదర్శి గురుడు దయానంద్, పద్మశాలి సంఘం పెద్దలు బ్రహ్మదండి లింగం, చిల్క గోపాల్, చిల్క సుదర్శన్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ హయాంలో అవినీతి పేరుకుపోయింది



మాట్లాడుతున్న ఆరెపల్లి సాయిలు

నవతెలంగాణ-ఆర్మూర్

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి పేరుకుపోయిందని భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెపల్లి సాయిలు అన్నారు. శనివారం పట్టణంలో సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో పుష్ప 2 విడుదల సందర్భంగా రోడ్డు షోలో సినీ హీరో అల్లు అర్జున్ పాల్గొన్న ఘటనలో మహిళా మృతి చెందగా శవానిన అడ్డం పెట్టుకుని నానా హంగామా చేసిన రేవంత్ రెడ్డి సర్కార్‌పై కాళ్లకు గజ్జలు కట్టుకుని పోరాటం చేసిన బీజేపీ నాయకులకు.. మహా కుంభమేళా ఘటనలో 30 మంది మృతిచెంది, 60 మందికి గాయాలు అయితే ఏ ఒక్క బీజేపీ నాయకుడు మాట్లాడకపోవడం సరికాదని అన్నారు. ఈ ఘటనలో 30 మంది మృతి చెందడం అత్యంత బాధాకరమని బీజేపీ పాలిత రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటే కండ్లు కనబడడటం లేదా..? అని ప్రశ్నించారు. ఇలాంటి తొక్కిసలాట కేరళ రాష్ట్రంలో జరిగితే ఈ పాటికే బీజేపీ నాయకులు రోడ్లపైకి వచ్చేవారని ఆయన గుర్తు చేశారు. మోడీ ఆపరేషన్ కాగర్ పేరుతో అటవీ సంపాదన కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసేందుకు మావోయిస్టులను చంపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మోహిన్, ఆనంద్, నరేష్, రాజేందర్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకులను శుభ్రంగా ఉంచాలి



మాట్లాడుతున్న ఎంపీఓ శ్రీదర్

నవతెలంగాణ-మోర్తాడ్

మండల ప్రజలకు తాగునీటిని అందించే వాటర్ ట్యాంకులను పది రోజులకోసారి శుభ్రం చేయించి నీటిని సరఫరా చేయాలని ఎంపీఓ శ్రీధర్ అన్నారు. మండలంలోని వడ్డియాట్, దోన్‌పాల్, గాండ్లపేట్ గ్రామాలలో తాగునీటి ట్యాంకులను ఆయన శనివారం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా పది రోజులకోసారి ప్రజలకు నీరందించే ట్యాంకులను శుభ్రపరిచి కలుషితం కాకుండా నీటిని సరఫరా చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో లీకేజీలుంటే తక్షణమే మరమ్మతులు చేసి నీరు కలుషితం కాకుండా లీకేజీకి మరమ్మతులు చేయాలని అన్నారు. ఆయన వెంట మిషన్ భగీరథ ఏఈ స్వరాజ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సాలూర మండల ఎంపీడీఓగా శ్రీనివాస్

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన సాలూర మండలం నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా హెచ్.శ్రీనివాస్‌ను అధికారులు నియమించారు. రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న హెచ్.శ్రీనివాస్‌ను సాలూర మండల ఎంపీడీవోగా బాధ్యతలు అప్పజెప్పినట్లు తెలిసింది. ఆయన సోమవారం నుండి సాలూర మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించనున్నట్లు సమాచారం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించడంతో అందులో భాగంగా నూతన మండలాలకు కొత్త ఎంపిడిఓలను ప్రభుత్వం నియమిస్తున్నట్టు తెలుస్తోంది.

ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించండి



సునీల్‌రెడ్డిని కలిసి సన్మానించిన జర్నలిస్టులు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

నియోజవర్గంలో పెద్ద మండలమైన భీంగల్‌లో విలేకరులకు ప్రెస్‌క్లబ్ లేక ఇబ్బందులు పడుతున్నారని.. నాయకుల సమావేశాలు చెట్ల కింద జరుగుతున్నాయని దీనివల్ల ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాలని కాంగ్రెస్ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డిని జర్నలిస్టులు కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆయన.. భీంగల్ తహసీల్దార్‌తో మాట్లాడి ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించే విధంగా చూస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

భీంగల్ మండల జర్నలిస్టులు నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మద్దూరి భాస్కర్, ఉపాధ్యక్షుడిగా కోత్వాల లింబాద్రి, కార్యదర్శిగా మీసాల శ్రీనివాస్, కోశాధికారిగా తాటికొండ గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ సభ్యులను సునీల్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు దుర్గ ప్రసాద్, రాజేశ్వర్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలి

- 5న జరిగే రైతు సదస్సును విజయవంతం చేయండి
- చెరుకు ఉత్పత్తిదారుల సంఘం కన్వీనర్ ఆకుల పాపయ్య



మాట్లాడుతున్న ఆకుల పాపయ్య

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్సీఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వం తెరిపించి నడిపించాలని డిమాండ్‌తో ఈనెల 5న జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో చెరుకు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జరిగే చెరుకు రైతుల సదస్సును విజయవంతం చేయాలని కన్వీనర్ ఆకుల పాపయ్య కోరారు. శనివారం ఆర్యనగర్‌లో గల చెరుకు నాయకులు పోచారం సంతోష్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాపయ్య మాట్లాడారు. తెలంగాణ సహకార రంగంలో కొనసాగిన ఏకైక చెక్కర ఫ్యాక్టరీ ఎన్సిఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ అని తెలిపారు. ఇది నిజామాబాద్‌లో నాలుగు శాసనసభ నియోజకవర్గ పరిధిలోని 70 గ్రామాలలో ఇప్పటికీ చెరుకు పెట్టడానికి రైతులు సిద్ధంగా ఉన్నారని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఫ్యాక్టరీని తెరిపించి నడిపించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీలో 23,000 మంది సభ్యులుగా 8,000 మంది రైతులు రెగ్యులర్‌గా చెరుకు సప్లయ్ చేసేవారని ఇందులో 6వేల మంది వ్యవసాయ కూలీలకు పని దొరుకుతుందని, పర్మినెంట్‌గా 500ల మందికి ఉపాధి దొరుకుతుందని పాపయ్య అన్నారు. ఈ ఫ్యాక్టరీ 99 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, దీనిని అమ్ముకుంటే 400 నుంచి 500 కోట్ల రూపాయలకు వస్తాయని దీనిని అమ్ముకుందామని కొందరు రాజకీయ నాయకులు కుట్రలు పన్నుతున్నారని వారన్నారు. వారి ఎత్తులు రైతు ఉద్యమం ముందు ఫలించలేక చతికిలపడ్డారని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంత రైతులకు ఇచ్చిన మాట ప్రకారం చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని అందుకు అసెంబ్లీలో సబ్ కమిటీ వేశారని వేసిన సబ్ కమిటీ ఈ ప్రాంతంలో పర్యటించి పరిశీలించిందని వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత బీఆర్ఎస్ పార్టీలా కాలయాపన చేయకుండా చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించేందుకు తగిన కృషి చేయాలని, తగిన నిధులను కేటాయించాలని వారు అన్నారు. ముందుగా చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని ప్రభుత్వం ప్రకటించి రైతులకు చెరుకు విత్తనం ఉచితంగా సప్లై చేసి సబ్సిడీపై బోర్లకు యంత్ర పరికరాలకు సబ్సిడీపై అందించి రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. కొత్త ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వారవుతారని వారన్నారు. ఫ్యాక్టరీలను తెరిపించుకునేందుకుగానూ చెరుకు రైతులు అధిక సంఖ్యలో 05-02-2025న జరిగే రైతు సదస్సుకు హాజరుకావాలని కోరారు. సమావేశంలో బి.లక్ష్మారెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, కొట్టే గంగాధర్, ఆర్.పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హీరామల్ల లక్ష్మీనారాయణ కుటుంబాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ అనిల్ కుమార్, సంతోష్, రాజేశ్వర్, రమేష్, రవి యాదవ్, సాయినాథ్, బేగారి నర్సయ్య, కుమ్మరి గంగాధర్, హన్మగౌడ్, నరేష్, గౌడ్, శివ కుమార్, రాములు, రాజశేఖర్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టు మృతి



మహిపాల్ (ఫైల్)

నవతెలంగాణ-ఎడపల్లి/కంఠేశ్వర్

రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టు మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని జానకంపేట్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలో శుక్రవారం జరిగింది. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మహిపాల్ ఓ టీవీ ఛానెల్‌లో వీడియో జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు. ఎడపల్లి మండలం ఠానాకలాన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా జానకంపేట్ అలీసాగర్ వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. తీవ్ర గాయాల పాలైన మహిపాల్‌ను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కాగా ప్రమాదం ఎలా జరిగిందో? తెలియాల్సి ఉంది. అందరితో కలుపుగోలుగా ఉండే మహిపాల్ మృతిని జర్నలిస్టులు జీర్ణించుకోలేకపోతున్నారు. వీడియో జర్నలిస్టు మహిపాల్ మృతి పట్ల జర్నలిస్టులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఇటీవలే ఓ పత్రికలో పనిచేసే విజయ్ అనే సీనియర్ జర్నలిస్టు గుండెపోటుతో చనిపోయారు. ఆయన మృతి మరచిపోకమునుపే మరో జర్నలిస్టు మృతి చెందడం బాధాకరమని, వీడియో జర్నలిస్ట్ మహిపాల్ మృతి పట్ల పలువురు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జర్నలిస్టు మహిపాల్ మృత దేహం వద్ద జర్నలిస్టులు నివాళి..



ఆర్థిక సహాయం అందజేస్తున్న పలువురు

కంఠేశ్వర్ : నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అలీసాగర్ శివారులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వీడియో జర్నలిస్టు మహిపాల్ మృతదేహం వద్ద జర్నలిస్టులు నివాళు లర్పించారు. మృతి విషయం తెలుసుకుని జిల్లా ఆసుపత్రిలోని పోస్టుమార్టం వద్దకు జర్నలిస్టులు భారీగా తరలివెళ్ళారు. జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ తరపున కార్పస్ ఫండ్ నుంచి మహిపాల్ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహా యం అందజేశారు. కే6 యాజ మాన్యం తరపున సంస్థ ప్రతినిధులు రూ.10 వేల ఆర్థిక సహాయం అంద జేశారు. అదే విధంగా స్పందించిన ఠానా కలాన్ (అలీసాగర్) సర్పంచి భాస్కర్‌రెడ్డి మహిపాల్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

ప్రతిభ కనబరిచిన క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-ఆర్మూర్

నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహించే 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' (ఈబిఎస్‌బి) శిబిరాలు దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సాంస్కృతిక, భాషా, సామాజిక పరిమళాలను పెంపొందించే ందుకు ఉద్దేశించబడ్డాయని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ అల్జాపూర్ దేవేందర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాల ద్వారా విద్యార్థులు వివిధ రాష్ట్రాల సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలను తెలుసుకోవడమే కాకుండా, జాతీయ ఏకత్వాన్ని ప్రోత్సహిస్తారని వివరించారు. ఇటీవల రాజస్థాన్ ఉదయపూర్‌లో జరిగిన ఈబి ఎస్‌బి శిబిరంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చిన క్యాడెట్లు పాల్గొన్నారని అన్నారు. ఈ శిబిరంలో క్యాడెట్లు పరస్పర సంస్కృతులను, భాషలను, సంప్రదాయాలను తెలుసుకోవడంలో పాల్గొన్నారు. శిబిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, చర్చలు, సాహస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్యాంపులో క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల నుంచి జూనియర్ అండర్ ఆఫీసర్ ఠాకూర్ వైశాలినీ, 12వ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి నాయిర్, బెటాలియన్ లెవెల్‌లో 7 మెంబర్స్‌ను ఎంపిక చేశారు. క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నుంచి ఠాకూర్ వైశాలి ఒకరు ఈ క్యాంపులో భాగంగా వైశాలి కోకోలో గోల్డ్ మెడల్ బెస్ట్ కేడెట్ మెడ ల్‌ను, నేషనల్ సర్టిఫికెట్‌ను పొందినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భం గా క్షత్రియ కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ సర్టిఫికెట్‌తో అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్, ప్రిన్సిపాల్ ఆర్కే పాండే, వైస్ ప్రిన్సిపాల్ బి.నరేందర్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ జె.వెంకటేష్ అభినందించారు.

జక్రాన్‌పల్లి బస్టాండ్‌లో అన్ని సదుపాయాలు కల్పించాలి

- నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జోష్న



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్‌లో అన్ని సదుపాయాలు కల్పించాలని నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జోష్న అన్నారు. శనివారం ఆర్మూర్ డిపో పరిధిలోని అన్ని బస్టాండ్‌లను పరిశీలించారు. అందులో భాగంగా జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో బస్టాండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లను పరిశీలించారు. బస్టాండ్‌లో కూర్చోవడానికి సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయాలని మేనేజర్ రవిని ఆదేశించారు. అదేవిధంగా బస్టాండ్ ఆవరణ అంతా శుభ్రంగా ఉంచడానికి ఒక వ్యక్తిని ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఆర్మూర్ డిపోకు చెందిన ఆర్డీనరీ ఎక్స్‌ప్రెస్ బస్సులు బస్టాండ్‌కు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ రవికి తెలియజేశారు. ఆమె వెంట నిజామాబాద్ రీజియన్స్ డిప్యూటీ మేనేజర్ సరస్వతి, ఆర్టీసీ అధికారులు తదితరులున్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్వేరియం తయారీ

- రెంజర్ల విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ముప్కాల్

తక్కువ ఖర్చుతో ఎక్వేరియంను జడ్పీహెచ్ఎస్ రెంజర్ల పాఠశాల విద్యార్థులు తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్ మాట్లాడుతూ.. వాడి పడేసిన వస్తువులతో తమ పాఠశాల విద్యార్థులు అక్వేరియంను తయారు చేశారన్నారు. అక్వేరియం తయారీకి పాత వాటర్ బబుల్, ఎల్ఈడి లైట్, ఎరేటర్, గవ్వలు, రంగురాళ్లను ఉపయోగించారని, ఇందులో స్థానికంగా దొరికే చేప పిల్లలతో పాటు మరి కొన్ని రంగుల చేపలను ఉంచి సంరక్షించుకుంటూ అక్వేరియంను రూపొందించారని పేర్కొన్నారు. తద్వారా పిల్లలకు జీవవైద్యం ప్రాముఖ్యత, జంతువులపై ప్రేమ అభిమానం పెరుగుతుందన్నారు. తయారు చేసిన ఎక్వేరియంను స్టాఫ్ రూమ్‌లో ఉంచి, రోజుకు ఒక తరగతి విద్యార్థుల చొప్పున దీని బాధ్యత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్వేరియం తయారీలో స్కూలు ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు సాయం చేసినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు బీరువాల వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపాలిటీ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ఉన్నత పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థి పసుపుల భూమేశ్వర్ టీచర్ రూ.16 వేల విలువగల రెండు బీరువాలు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | ఫిబ్రవరి 02, 2025 | www.navatelangana.com

భార్య వేధింపులతో గోదావరిలో దూకి భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన రావుల దమ్మయ్య (35) యంచ గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై వినయ్ కుమార్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్‌కు చెందిన దమ్మయ్యకు ఇద్దరు భార్యలు. పెద్ద భార్య రావుల పోసాని, చిన్న భార్య రావుల సవిత. చిన్న భార్య సవిత ఆమె చెల్లెలు రామవ్వతో కలిసి ప్రతి చిన్న విషయానికి భర్తతో గొడవ పడుతూ మానసికంగా వేధించడంతో మనస్థాపం చెందిన భర్త శుక్రవారం రాత్రి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుంటానని తన ద్విచక్ర వాహనంపై యంచ బ్రిడ్జిపై చెప్పులు, బైకును వదిలి దూకాడు. రాత్రి సమయం కావడంతో శనివారం ఉదయం జాలర్లతో వెతికించగా దమ్మయ్య మృతదేహం లభించింది. సోదరుడు మారయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.


దమ్మయ్య మృతదేహం

ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి

నవతెలంగాణ-ధర్పల్లి

ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతిచెందారు. ఎస్ఐ రామకృష్ణ వివరాల ప్రకారం.. మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన బొల్లారం సాయిలు (52) తన సొంత పనుల నిమిత్తం శనివారం మండల కేంద్రానికి తన ట్రాక్టర్‌పై వస్తుండగా.. ధర్పల్లి గ్రామ సమీపంలోకి రాగానే ట్రాక్టర్ స్టీరింగ్ ఫెయిల్ అయ్యి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. దీంతో అక్కడికక్కడే సాయిలు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే సాయిలు మృతిచెందడం పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



శాసన మండలి ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పక్కాగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


మాట్లాడుతున్న కలెక్టర్

శాసన మండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. శాసన మండలి పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సీఈఓ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 33 మండలాలలోని 48 పోలింగ్ కేంద్రాల పరిధిలో 30,593 మంది ఓటర్లు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 33 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3529 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సంబంధించి పాటించాల్సిన నిబంధనల గురించి ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, వాల్ రైటింగ్, జెండాలు, ప్రకటనలను తొలగించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఎక్కడ కూడా ఏ చిన్న అలసత్వానికి సైతం తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎం.సీ.ఎం.సీ కమిటీని ఏర్పాటు చేశామని, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రసారాలను నిశితంగా పరిశీలన జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలకు అనుగుణంగా జారీ చేస్తామన్నారు. ఈ.సీ మార్గదర్శకాల మేరకు నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను తప్పిదాలకు తావులేకుండా పక్కాగా రూపొందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7వ తేదీలోపు పరిష్కరించాలని గడువు విధించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులను సరిచూసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలు తాజా కూరగాయలను తీసుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గర్భిణీలు, బాలింతలు తప్పకుండా తాజా కూరగాయలను తీసుకోవాలని, రక్తం వృద్ధి కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ అన్నారు. శనివారం ఇందల్‌వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఇందల్‌వాయి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ ఆరోగ్య పౌష్టికాహార దినోత్సవాన్ని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ మాట్లాడుతూ.. గర్భిణులందరూ 12 వారాలలోపు ఆరోగ్య కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని ఆ సమయంలో మొదటి డోసు ధనుర్వాతము టీకాపై, హిమోగ్లోబిన్ పరీక్ష చేసిన తర్వాత ప్రసవానికి అవసరమైనంత హిమోగ్లోబిన్ ఉందా లేదా పరీక్షించి ఆ తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రసవం జరిగే నాటికి ఖచ్చితంగా 12 నుంచి 14 గ్రాముల హిమోగ్లోబిన్ ఉండాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే బాలామృతాన్ని బాలింతలు తన పిల్లలకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే గుడ్లు, పాలు గర్భిణీ స్త్రీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరి ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, ఆరోగ్య కార్యకర్తలు రోజా రాణి, స్వరూప, ఆశా కార్యకర్త సరోజ, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉమ్మడి మెదక్ కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని ప్రకటించడంతో నరేందర్‌రెడ్డి అనుచరులు ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులతో శనివారం జిల్లా కాంగ్రెస్ భవన్ ఎదుట బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరద బట్టు వేణురాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం ఆనందంగా ఉందని, కాంగ్రెస్ అధినాయకత్వం నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంతోనే దాదాపు నరేందర్‌రెడ్డి గెలుపు ఖరారు అయిందని, కొన్ని సంవత్సరాలుగా నరేందర్‌రెడ్డి విద్యారంగంలో ఎనలేని కృషి చేశారని విద్యార్థి, నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యల పట్ల నరేందర్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన ఉందని అన్నారు. అలాంటి నాయకులు శాసనమండలిలో ఉంటే ప్రజా సమస్యలను ముఖ్యంగా పట్టభద్రుల నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తారని వివరించారు. కాబట్టి ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రులు ప్రతి ఒక్కరూ నరేందర్‌రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఎన్ఎస్‌యుఐ కార్యకర్త నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్లను పంపిణీ చేయకుంటే పోరు

- కోటయ్య క్యాంప్ డబుల్ ఇండ్ల పంపిణీలో ఎమ్మెల్యే పోచారం నిర్లక్ష్యం వీడాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నూర్జహాన్ డిమాండ్

నవతెలంగాణ-వర్ని



మాట్లాడుతున్న నూర్జహాన్

మండల కేంద్రంలోని కోటయ్య క్యాంపులో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన నిరుపేదలందరికీ పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నూర్జహాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వర్ని మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కోటయ్య క్యాంపులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి ఇండ్లు పంపిణీ చేస్తారని నిరుపేదలు ఆశగా ఎదురు చూస్తున్నారని, గూడు లేని వారిపై పోచారం శ్రీనివాస్‌రెడ్డికి కనికరం లేదని విమర్శించారు. సంబంధిత అధికారులు ఇళ్లను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో లబ్దిదారులతో కలిసి పెద్దఎత్తున పోరాటాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, నాయకులు సాయిబాబు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంలను, ఉపాధ్యాయులను
మధ్యాహ్న భోజన విధుల నుంచి తప్పించాలి
టీఎస్ యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-కామారెడ్డి



టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌లు అందజేత

ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన విధుల నుండి తప్పించాలని టీఎస్‌యూటీఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ మెంబర్షిప్ క్యాంపెన్‌లో శనివారం పలు స్కూళ్లలో మధ్యాహ్న భోజన విరామ వేళ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పకుండా మధ్యాహ్న భోజన బాధ్యతలు అప్పగించి విద్యార్థులకు చదువు చెప్పనీయకుండా ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా విద్యార్థులకు చదువులు దూరం చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు చదువు చెప్పడానికే నియమించారు కానీ మిగతావిధులకు ఎలా బాధ్యులవుతారని ప్రశ్నించారు. ప్రభుత్వమే మధ్యాహ్న భోజన ఏజెన్సీలను నియమించి వారినే బాధ్యులను చేయవలసిందిగా కోరారు.

'ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయులను మధ్యాహ్న భోజనంలో వస్తున్నటువంటి సమస్యలపై బాధ్యులను చేయడం వలన ఉపాధ్యాయులు మానసిక వేదనకు గురి అవుతున్నారు. కావున ఉపాధ్యాయుల ప్రధానోపాధ్యాయులను మధ్యాహ్న భోజన విధుల నుండి తప్పించి ప్రభుత్వమే ప్రత్యేక అధికారులను నియమించాలని' కోరారు. మధ్యాహ్న భోజన సమస్యలపై సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను వెంటనే తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డబ్ల్యూఎఫ్, రాష్ట్ర కన్వీనర్ రాజవర్ధన్, జిల్లా బాధ్యులు నర్సింహారావు, నారాయణ, సాయి గౌతము, ఏసురత్నం, నాంపల్లి, బాలయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నాలేశ్వర్ గ్రంథాలయానికి కుర్చీలు, టేబుల్స్ అందజేత

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాళేశ్వర్ గ్రామ వివేకానంద గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు కుర్చీలు, టేబుల్స్‌ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిన్నోళ్ల ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నాళేశ్వర్ పర్యటనలో భాగంగా గ్రంథాలయానికి గది కొరతతో పాటు సామగ్రి లేదని దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన గది నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు సామగ్రిని అందజేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డిని ఆదేశించగా శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కుర్చీలు, టేబుల్స్‌ను అందజేయగా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతన్న, సంజీవ్, హన్మాండ్లు, సంపత్, సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లభాష ప్రావీణ్యంపై సదస్సు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



అందజేసిన ప్రశంసాపత్రాలతో విద్యార్థులు


మాట్లాడుతున్న జ్యోతి

విద్యార్థి దశ నుంచే వేదికలపై ప్రసంగించడం వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడతాయని, భయం దూరమవుతుందని, అందుకే లెట్స్‌టాక్ సంస్థ ఆధ్వర్యంలో సెమినార్‌లు నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు ఎం.జ్యోతి, ఎం.భాస్కర్ తెలిపారు. ఆంగ్లభాష ప్రావీణ్యంపై లెట్స్‌టాక్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. సమకాలీన అంశాలపై అద్భుతంగా ప్రసగించిన వారికి జ్ఞాపికలను అందజేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సందీప్‌గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో లెట్స్‌టాక్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఔట్‌డోర్-సెమినార్ నిర్వహించారు. ఈ సంస్థలోని నగరంలో గల మూడు బ్రాంచీల నుంచి విద్యార్థులు ఈ సెమినార్‌కు హాజరయ్యారు. మొత్తం మూడు కేటగిరీలో సంస్థ వ్యవస్థాపకులు ఎం.జ్యోతి, ఎం.భాస్కర్ ఈ సెమినార్‌ను నిర్వహించారు. ఇందులోని విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాముఖ్యత, బాలికల చదువు, ఆడపిల్లల భద్రత, టీచర్ గొప్పతనం, నేటి కాలంలో ఆంగ్లభాష అవసరం తదితర అంశాలపై విద్యార్థులు ప్రసంగించారు. మూడు కేటగిరిలో శ్రేయ(సిరికొండ), వాజేదా తబుస్సమ్, ముస్తాఫా అలీ, కుందన, మీసా ధీరజ్, శ్లోక్, ఆశ్రిత, తేజల్ శణ్ముఖప్రియ తదితరులు విజేతలుగా నిలిచారు. గ్రామర్ తప్పులు లేకుండా, కాన్ఫిడెన్స్‌గా వేదికపై ప్రసంగించిన వారిని విజేతలుగా నిర్ణయించినట్టు ఎం.జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా ర్యాలీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మహా ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఎఫ్ ఫీజు బకాయిల గురించి 400 మంది మేనేజ్‌మెంట్ సభ్యులతో ధర్నా చౌకులో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గత 16 నెలలుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కళాశాలలను నడపడం భారంగా మారిందన్నారు. సిబ్బందికి జీతాలు చెల్లించలేక, భవనాలకు అద్దెలు చెల్లించలేక, తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యపై ప్రజా ప్రభుత్వంలోని నాయకులందరినీ కలిసి విన్నవించామని, అలాగే ఉపముఖ్యమంత్రిని డిసెంబర్ నెలలో 20వ తేదీన కలిస్తే డిగ్రీ పిజి కళాశాలల బకాయి ఫీజులను చెల్లిస్తామని హామీనిచ్చారని, కానీ ఇంతవరకు ప్రభుత్వం 5శాతం మొత్తాన్ని కూడా చెల్లించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. సిబ్బంది నుంచి, భవన యజమానుల నుంచి, అప్పు ఇచ్చిన వారి నుంచి తీవ్ర ఒత్తిడి పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని.. లేకుంటే కళాశాలలను నిరవధికంగా బంద్ చేసి పరీక్షలను కూడా నిర్వహించబోమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి మేనేజ్మెంట్ సభ్యులు, అన్ని యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి (కేయు), సీతారాంరెడ్డి (ఓయు), నాగేందర్ రెడ్డి (ఎంజీయు), వెంకటేశ్వరరావు (ఎస్‌యు), నారాయణగౌడ్ (పియు), సంజీవ రెడ్డి (టీయు), జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు రామారావు, భాస్కర్‌రావు, రమేష్, నాగయ్య, నర్సింహ యాదవ్, మారయ్య, జైపాల్‌రెడ్డి, గాయత్రి శ్రీనివాస్, వేణుమాధవ్, సైదారావు, స్పందన శ్రీనివాస్‌రెడ్డి, నర్సయ్య, అశోక్ పాల్గొన్నారు.

యాప్‌ల ద్వారా ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరి అరెస్ట్

- వివరాలు వెల్లడించిన ఏసీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా కేంద్రంలో ఎంజిఐ యాప్ ద్వారా ప్రజలను మోసగిస్తున్న ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఆన్‌లైన్ యాప్ (ఎంజీఐ) ద్వారా 12 మంది నుంచి రెండు లక్షల యాభై వేల రూపాయలు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక ఐదవ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ నార్త్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మయ్య ఆధ్వర్యంలో కేసులు నమోదు చేసి విచారణ చేపట్టగా నగరంలోని ముజాహిద్‌నగర్‌కు చెందిన ఫోటోగ్రఫీ పనిచేసే షేక్ అమీర్ అలియాస్ ఖలీల్, భర్కత్ పురకు చెందిన డెలివరీ బాయ్‌గా పనిచేసే సయ్యద్ ఇమ్రాన్ అలీని అదుపులోకి తీసుకోవడంతో కేసు కొలిక్కి వచ్చింది. ఆన్‌లైన్‌లో డబ్బులు సంపాదించడం ఎలా అని టెలిగ్రాం యాప్‌లో వెతుకుతుండగా (ఎంజిఐ) యాప్ ద్వారా పెట్టుబడులు పెట్టాలని షేక్ అమీర్ ముందుగా తెలుసుకున్నారు. అతని ద్వారా సయ్యద్ ఇమ్రాన్ జాయిన్ అయ్యారు. ఈ యాప్ ద్వారా ఇద్దరు కొందరిని మెంబర్‌లుగా చేర్పించారు. దాని కోసం నగరంలోని ముజాహిద్‌నగర్ హష్మీ కాలనీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దానికి యాప్ నిర్వహకుల ద్వారా డబ్బులు పొందిన ఇద్దరు చాలా మంది చేత పెట్టుబడులు పెట్టించారు. స్కానర్ ద్వారా పెట్టుబడులు పెట్టించి వాటిని మళ్లీ వెనక్కి తీసుకోకుండా ఫ్రీజ్ చేసేవారు. ఆఫర్స్ డబ్బులు పొందాలంటే మళ్లీ పెమేంట్ చేయాలని మోసాలకు పాల్పడ్డారు. ఎంజిఐ యాప్ పర్చువల్ యాప్ ఐపి అడ్రస్ కాలిఫోర్నియాలోని లాస్ ఎంజిల్స్ నుంచి ఆపరేట్ చేస్తున్నట్లు, భారత్‌లో శాలి వర్మ ఆపరేట్ చేస్తున్నట్టు చేసి ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఎంజిఐ యాప్‌లో ఒకరిని చేర్పించిన యాభై రూపాయల నుంచి 100 రూపాయలు లబ్ధి పొందుతారని మోసపూరితంగా రూ.80 వేల వరకు సంపాదించారు. ఇద్దరు ఐదు నెలల కాలంలో యాప్ ద్వారా ప్రజలను మోసం చేయగా ప్రారంభ దశలోనే ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఏసీపీ తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌గా గంగాధర్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ మున్సిపల్ కమిషనర్‌గా గోపు గంగాధర్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకుముందు భీంగల్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన వై.రామకృష్ణను వరంగల్ కార్పొరేషన్‌కు అధికారులు బదిలీ చేసినట్టు సమాచారం. గతంలో భీంగల్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన గోపి గంగాధర్‌ను తిరిగి మళ్లీ అధికారులు భీంగల్‌కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా గోపి గంగాధర్‌ను మున్సిపల్ సిబ్బంది స్థానిక నాయకులు కలిసి పూలమాల శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ ప్రారంభం

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలంలోని ఉన్నత పాఠశాలలో శనివారం నుంచి పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ కార్యక్రమాన్ని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణలోని ప్రభుత్వ స్కూళ్లలో చదివే టెన్త్ విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పిందని అన్నారు. స్కూళ్లలో స్పెషల్ క్లాసులకు హాజరయ్యే టెన్త్ విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుందని, ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20వ తేదీవరకు ఈ స్నాక్స్ అందించనున్నట్టు అందుకు సబంధించిన మెనూ కూడా డిసైడ్ చేశామని తెలిపారు. సాయంత్రం వేళల్లో ఉడకబెట్టిన పెసర్లు, బొబ్బర్లు, మిల్లెట్, బిస్కెట్లు, పల్లి పట్టీ, శనగలు, ఆనియన్ పకోడీ అందించాలని ప్రభుత్వం విద్యాశాఖను ఆదేశించింది. ఈ స్నాక్స్ పథకం కింద ఒక్కో స్టూడెంట్‌కు రోజుకు రూ.15 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ రామ్‌చందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు

నవతెలంగాణ-బాల్కొండ



మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ మోటివేటర్ ఈరవత్రి మారుతి విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాసులను శనివారం నిర్వహించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో మీరు ముందుకు సాగాలని సూచిస్తూ, ఇంట్లో తల్లిదండ్రులు అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని, పెద్దలకు గౌరవమిస్తూ మాట్లాడాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఏదైనా మనం సాధించాలంటే పాఠశాల నుంచి మొదలవుతుందని అన్నారు. స్కూల్ నుంచి ఇంటికి వెళ్లాక మంచి బుక్స్, న్యూస్ పేపర్స్ లాంటివి చదివితే ఎంతో జ్ఞానం వస్తుందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే మోటివేషన్ క్లాసెస్ కోసం ఈరవత్రి మారుతి తన సొంత డబ్బులతో ఎక్కడికైనా ఏ స్కూల్‌కైనా వచ్చి విద్యార్థులకు మంచి మోటివేషన్ క్లాసు ఇస్తున్నారు. చిట్టాపూర్ గ్రామంలో స్కూలుకు వచ్చినందుకు ఉపాధ్యాయులు ఈరవత్రి మారుతిని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు తొర్లికొండ విద్యార్థులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈ నెల 29 నుంచి 31 వరకు పొలంపియా స్కూల్ తూప్రాన్ మెదక్ జిల్లాలో జరిగిన 68వ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు బాలికల విభాగంలో చిక్కాల శ్రీవర్షిని, గేడెం వనజ, గంజి వరలక్ష్మి.. బాలుర విభాగంలో కొమిరె కిషోర్, పెండ్యాల నవనీత్ పాల్గొని బంగారు పతకాలు సాధించారు. బాలికల జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన చిక్కాల శ్రీ వర్షిని, బాలుర విభాగంలో కొమురె కిషోర్ ఈనెల 13 నుంచి 17 వరకు శంబాజీనగర్, మహారాష్ట్రలో జరిగే 68వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోటీలలో పతకాలు సాధించిన, జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎం.శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, డాక్టర్ నరసింహారావు, సునీత, కృష్ణ, మాలతి, పల్లె గంగాధర్, గౌతమి, ఓఎస్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్-9 ద్వారా 54 మంది బాలకార్మికులకు విముక్తి : ఎస్పీ సింధు శర్మ

నవతెలంగాణ-కామారెడ్డి

18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 06 కేసులు నమోదు చేసినట్టు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. శనివారమిక్కడ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ - 9 విడుతలో జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్పించినట్టు తెలిపారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 03 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 54 మంది బాలకార్మికులను గుర్తించగా.. ఇందులో 45 మంది మగ పిల్లలు, తొమ్మిది బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 46 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించామని, ముగ్గురిని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ చేర్పించినట్టు తెలిపారు. మరో ముగ్గురిని చిల్డ్రన్ హోమ్‌కు అప్పగించినదని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ -11 నోడల్ అధికారి అయిన అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి ని, లేబర్, ఉమెన్, చైల్డ్ వెల్ఫేర్, ఎన్జీవోఎస్, యస్ఐలు, టీం సిబ్బంది యొక్క పనితీరును అభినందించారు.